RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిళ్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 173 పేజీలు - 08 వెల - 02/- శుక్రవారం 16 మే 2025



## సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

☛కాళేశ్వరం వద్ద సిఎం, మంత్రుల పుణ్యస్నానం
☛సరస్వతీ మాత విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

**అక్షరవేదం/కాళేశ్వరం,మే15:** కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ పుష్కరస్నానం ఆచరించారు. గురువారం సాయంత్రం కాళేశ్వరం చేరుకున్న సిఎం రేవంత్.. సరస్వతీ పుష్కర ఘాట్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి లతో కలిసి పుష్కరస్నానం ఆచరించారు. ఆ తర్వాత సరస్వతీదేవి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు. అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి,

వివరాలు 2లో

## కంచె గచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరించండి

☛యధాతథ స్థితి కొనసాగించకుంటే జైలుకెళ్లక తప్పదు
☛భూములపై మరోమారు విచారించిన సుప్రీం
☛విచారణ జూలై 18కి వాయిదా వేసిన ధర్మాసనం



**అక్షరవేదం/న్యూఢిల్లీ,మే15:** హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది సమయం కోరారు. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై కేసుల

వివరాలు 2లో



## అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత


- ఆ భయంతోనే కులగణనకు మోడీ అంగీకారం
- బీహార్పర్యటనలో రాహుల్ విమర్శలు

**అక్షరవేదం/న్యూఢిల్లీ,మే15:** దేశంలో అణ గారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని

వివరాలు 2లో

## కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు

☛ముందు వెళ్లి క్షమాపణలు చెప్పండి☛మధ్యప్రదేశ్ మంత్రికి సుప్రీం ఆదేశాలు



**అక్షరవేదం/న్యూఢిల్లీ,మే15:** సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ముందుగా క్షమాపణలు చెప్పాలని మధ్యప్రదేశ్ మంత్రిని సుప్రీం ఆదేశించింది. ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పండి. ఇలాంటి అంశాల్లో కాస్త సున్నితంగా వ్యవహరించండని ఆగ్రహం వ్యక్తంచేసింది. పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. హైకోర్టు ఆదేశాల మేరకు ఆయనపై కేసు కూడా నమోదైంది. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరింది. హైకోర్టు ఆదేశాలపై ఆయన అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిం చారు. మంత్రి పిటిషన్‌ను శుక్రవారం విచారించేందుకు కోర్టు అంగీకరించింది. అంతేగాకుండా

వివరాలు 2లో

## 8వేల కోట్ల ఫీజు బకాయిలు

☛తక్షణమే చెల్లించి ఆదుకోండి ☛సిఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ



**అక్షరవేదం/హైదరాబాద్,మే15:** తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ. 8వేల కోట్ల బకాయిలు పేరుకు పోయాయి. బకాయిలు చెల్లించక పోవడంతో ప్రైవేటు- కళాశాలలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీ రింగ్ కళాశాలలు మూతపడ్డాయి. కొన్ని కాలేజీ లు ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వమే విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలు పేరుకు పోయాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. బండి సంజయ్ పేర్కొన్న వివరాల ప్రకారం, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల

వివరాలు 2లో

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి : కేటీఆర్



**అక్షరవేదం/హైదరాబాద్,మే15:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వం తరఫున వాదిస్తున్న అడ్వకేట్‌ను సుప్రీంకోర్టు హెచ్చరించింది. కంచ గచ్చిబౌలి అడవుల విధ్వంసానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ హెచ్చరించింది. రేవంత్ రెడ్డి చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టు హెచ్చరికలు జారీ చేసింది. రేవంత్ రెడ్డి మూర?త్వం వల్ల అధికా రులు జైలుకు వెళ్లాల్సి వస్తుంది. వీటన్నింటికీ తాను బాధ్యుడిని కాదని రేవంత్ రెడ్డి తప్పించుకునే అవకాశం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై, కంచె గచ్చిబౌలి

వివరాలు 2లో




## అతివల రామప్ప పర్యటనపైనా రాజకీయమా..?

☛కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్న బిఆర్ఎస్ నేతలు
☛సబితమ్మకు ఇప్పుడు తెలంగాణ గుర్తుకు వచ్చిందా
☛మండిపడ్డ మంత్రి సీతక్క



**అక్షరవేదం/ములుగు,మే15:** మిస్ వరల్డ్ కంటేస్టెంట్ల ములుగు, రామప్ప దేవాలయ పర్యటనను వివాదాస్పదం చేస్తున్నారని బిఆర్ఎస్‌పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రతి అంశాన్నీ వక్రీకరించడం బిఆర్ఎస్‌కు పరిపాటిగా మారిందని అంటూ ఫైర్ అయ్యారు. ప్రతి చిన్న విషయానికి తెలంగాణ సెంటిమెంటును రుద్ది తెలంగాణ ప్రతిష్టను దిగజార్చవద్దని మంత్రి సీతక్క

వివరాలు 2లో

# 8వేల కోట్ల ఫీజు బకాయిలు

(మొదటి పేజీ తరువాయి)

యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధ్యాపకులకు జీతాలు, సిబ్బందికి భత్యాలు, కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీ రింగ్ కళాశాలలు మూతపడటం ప్రారం భించాయని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించనిదే సర్టిఫికెట్లు- ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య వాగ్వాదాలు తీవ్రమై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళుతున్నాయని అన్నారు.అసెంబ్లీ సాక్షిగా ఫీజు బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ చేయాలని ఒకసారి, మరోసారి 12 వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ మాటలను విస్మరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం నుండే బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రభుత్వానికి హితవు పలుకుతూ, విద్యార్థుల భవిష్యత్తును, కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టు-కుని తక్షణమే బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వం లక్షలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మానసిక క్షోభ కలిగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారంలో చేసిన తప్పులను ఒప్పుకోవాలి. వందల బుల్డోజర్లతో ధ్వంసం చేసిన కంచె గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలి. లేకుంటే రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవు. కంచె గచ్చిబౌలి భూములను అమ్మి పది వేల కోట్ల రూపాయల స్కాం చేయడం ముమ్మాటికి అవినీతి, నమ్మక ద్రోహమే. సెలవు దినాల్లో బుల్డోజర్లను పంపి అడవులను ధ్వంసం చేయడం ముమ్మాటికి పర్యావరణ చట్టాల ఉల్లంఘనే. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్య చర్యల ఫలితంగా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగింది. కంచె గచ్చిబౌలి భూములను ప్రభుత్వం కాపాడాల్సిందే. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తాను సృష్టిం చిన విధ్వంసానికి, తన బాధ్యతారాహిత్యానికి, చేసిన పది వేల కోట్ల స్కాంకు బాధ్యత వహించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# యాదాద్రిని దర్శించుకున్న సుందరాంగులు



**అక్షరవేదం/యాదగిరిగుట్ట,మే15:** మిస్‌వరల్డ్ పోటీ కోసం హైదరాబాద్ చేరుకున్న అందగత్తెలు వివిధ ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ గెస్ట్‌హౌస్ నుంచి బ్యాటరీ వాహనాల్లో చేరుకున్న సుందరీమణులు అఖండ దీపారాధన మండపంలోజ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలయ ఏఈవో భాస్కర్ తదితరులు ఉన్నారు. అక్టోపస్, తెలంగాణ స్పెషల్ పోలీస్, ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది భద్రతను పర్యవేక్షించారు. టూరిజం విలేజ్‌గా గుర్తింపు తెచ్చుకున్న పోచంపల్లిని ఆఫ్రికా ఖండానికి చెందిన 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. వారికి స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఇక్కత్ చీరల ప్రత్యేకత, తయారీ విధానాన్ని విదేశీ అతిథులు పరిశీలించారు. పలువురు భామలు స్వయంగా చీరలను నేసి సంబరపడ్డారు.

# నాంపల్లి వద్ద రౌడీషీటర్ దారుణ హత్య

**అక్షరవేదం/హైదరాబాద్,మే15:** నగరంలోని నాంపల్లిలో దారుణం చోటు-చేసుకుంది. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే.. చాంద్రాయణగుట్టకు చెందిన అయాన్ ఖురేషీ ఓ కేసు నిమిత్తం నాంపల్లి కోర్టుకు వచ్చాడు. అనంతరం తిరిగి వెళ్తుండగా ఐదుగురు దుండగులు ఆయన్ను వెంబడించారు. క్యాన్సర్ ఆస్పత్రి వద్ద తొలుత బ్యాట్‌తో దాడి చేశారు. అనంతరం కత్తులతో గొంతు కోసి పొట్టలో పొడిచి చంపారు. హత్యకు ఉపయోగించిన బ్యాట్, కత్తులను ఘటనాస్థలంలోనే వదిలి పరారయ్యారు. సమాచారం అందుకున్న నాంపల్లి పోలీసులు.. ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన ఒక్కసారిగా కలకలం రేపింది. స్థానికులు బయాందోళనలకు గురయ్యారు.

# సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదల య్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. దీంతో గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహిస్తోంది. కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో ఇవాళ్టి నుంచి ఈనెల 26వ తేదీ వరకు సుమారుగా 12 రోజుల పాటు- సరస్వతీ నది పుష్కరాలు జరుగునున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయడంతో పాటు- పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు- చేశారు.

# కంచె గచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్దరించండి

(మొదటి పేజీ తరువాయి)

విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు- తెలపగా.. ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలనుకుంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. అనంతరం తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు-, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ- సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.

# అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ- విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు- కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ- ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ- గేటు- బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు.

# కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తీరును తప్పుపట్టింది. ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలను వెల్లడించిన కర్నల్ ఖురేషీని ఉద్దేశిస్తూ ఆమెను 'ఉగ్రవాదుల సోదరి' అని విజయ్ షా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఇదికాస్త తీవ్ర దుమారం రేగడంతో మంత్రి వ్యాఖ్యలను హైకోర్టు బుధవారం సుమోటోగా తీసుకుంది. శత్రుత్వం, విద్వేషాన్ని ప్రోత్సహించినందుకు ఆయనపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలని జస్టిస్ అతుల్ శ్రీధరణ్, జస్టిస్ అనురాధా శుక్లాలతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తమకు నివేదించాలని రాష్ట్ర డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ... దేశంలో ఇంకా సమగ్రత, క్రమశిక్షణ, త్యాగం, నిస్వార్థం, గౌరవం, అజేయమైన ధైర్యం నిండి ఉన్న సంస్థ ఒక్క సైన్యం మాత్రమేనని పేర్కొన్నారు. అటు జాతీయ మహిళా కమిషన్ కూడా మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మహిళలపై ఇటు-వంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొంది. మంత్రి చేసిన వ్యాఖ్యలపై భాజపా సీనియర్ నాయకుడు ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. విజయ్ షాను 'మూర్ఖుడు' అని ఆయన సంబోధించారు. మరోవైపు విజయ్ షాపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.

# అతివల రామప్ప పర్యటనపైనా రాజకీయమా..?

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. ఈ సందర్భంగా నిన్న మిస్ వరల్డ్ కాంటెస్ట్స్ వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు- చేసిన ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బిఆర్ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని, కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని సె-టైర్లు వేశారు. ఇవంకా ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకుడు.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు. గుళ్లలోకి కాళ్ళు కడుక్కొని వెళ్ళడం గిరిజన సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్ళకు నీళ్ళు పోసింది. దానిని పట్టు-కొని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బద్నాం చేస్తున్నారని, నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్ళు కడిగితే అందరి కాళ్ళు కడిగించాలి కదా..? దానిని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కదా.. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..? అంటూ నిప్పులు చెరిగారు. ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసని.. అబద్ధాలు కాకుండా వాస్తవాలు మాట్లాడితే బాగుంటు-ందని సూచించారు. అబద్ధాలకు అంబాసిడర్ గా సబితమ్మ మారకూడదన్నారు. అధికారం పోయాక.. ప్రజలు, ఆత్మగౌరవం మీకు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు.

# క్యాన్సర్‌తో మృతిచెందిన కుటుంబానికి బాసట

**● రూ.7లక్షల ఆర్థిక సాయం అందించిన సిఎం రేవంత్**

**అక్షరవేదం/హైదరాబాద్,మే15:** అల్లారుముద్దుగా పెంచుకున్న పాప ఒక్కసారిగా అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి తీసుకెళితే బ్లడ్ క్యాన్సర్ అని పరీక్షల్లో తేలింది. పాపను రక్షించుకునేందుకు తల్లిదండ్రులు రూ.లక్షలు వెచ్చించారు. విషయం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి రావడంతో పాప చికిత్సకు రూ. 8 లక్షలు మంజూరు చేశారు. వ్యాధి ముదరడంతో పాప ప్రాణాలు కోల్పోయింది. ఆమె చికిత్సకు గతంలో చేసిన వ్యయానికి సంబంధించి మరో రూ.7 లక్షలను సీఎంఆర్ఎఫ్ నుంచి విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో అధికారులు ఆ మొత్తాన్ని విడుదల చేశారు. హైదరాబాద్ ఎల్బీ నగర్‌కు చెందిన రఘు, మంజుల దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె వేదవల్లికి (5) 2022లో తీవ్ర జ్వరం రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు ఆమెకు బ్లడ్ క్యాన్సర్ అని తేల్చారు. పాపను రక్షించుకునేందుకు రెండేళ్ల పాటు తల్లిదండ్రులు పలు ఆసుపత్రుల చుట్టూ తిప్పారు. చికిత్స వ్యయం నానాటికీ భారమవడంతో 2024లో ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో వేదవల్లి చికిత్సకు అవసరమైన రూ.8 లక్షలను మంజూరు చేశారు. చికిత్స అందించినప్పటికీ అప్పటికే వ్యాధి తీవ్రత పెరగడంతో గతేడాది చివరలో వేదవల్లి మరణించింది. ఆమె చికిత్సకు గతంలో ఆ కుటుంబం పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. దీంతో ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు రూ.7 లక్షలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు మంజూరు చేసిన రూ.7 లక్షల చెక్కును సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు వేదవల్లి తండ్రి రఘుకు గురువారం సచివాలయంలో అందజేశారు.

# వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్

**● ముంబై, హైదరాబాద్‌లలో ఇడి సోదాలు**

**● భారీగా నగదు, ఆభరణాలు స్వాధీనం**

**అక్షరవేదం/హైదరాబాద్,మే15:** హైదరాబాద్‌లో మరోసారి ఈడీ సోదాలు కలకలం సృష్టించాయి. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్‌లో దర్యాప్తును ఈడీ ముమ్మరం చేసింది. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్‌లో భాగంగా ఈడీ అధికారులు.. ముంబై, హైదరాబాద్‌తో పాటు 12 ప్రాంతాల్లో గురువారం సోదాలు నిర్వహించారు. ముంబైలో టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్‌గా పనిచేస్తున్న వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు తనిఖీలు చేసి.. భారీగా నగదును గుర్తించినట్లు సమాచారం. మొత్తం రూ.9 కోట్లకు పైగా నగదుతో పాటు రూ.23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా గురువారం ముంబయి, హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. రూ.9.04 కోట్ల నగదు, రూ.23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ తెలిపింది. ముంబయిలోని మిరా భయాందర్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు- స్థలాల్లో అక్రమ నిర్మాణాలకు 2009 నుంచి అనుమతులు ఇచ్చారు. ఈ కేసులో సీతారాం గుప్తా, అరుణ్ గుప్తా కీలక నిందితులుగా ఉన్నారు. నిందితులు అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి ప్రజలకు విక్రయించినట్టు- దర్యాప్తులో తేలింది. ఇందులో భాగంగా వీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్ వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. సోదాల్లో నిందితుల ఇళ్లలో నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ తెలిపింది.

# ఎయిర్‌పోర్టుల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ చేసే.. టర్కీ కంపెనీ క్లియరెన్స్ రద్దు



**అక్షరవేదం/న్యూఢిల్లీ,మే15:** పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడంతోపాటు డ్రోన్లు, ఆయుధాలు సరఫరా చేసిన టర్కీపై భారత్ కఠిన చర్యలు చేపడుతున్నది. దేశంలోని పలు విమానాశ్రయాల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు అందించే టర్కీ సంస్థ సెలెబి ఏవియేషన్ సెక్యూరిటీ క్లియరెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది.బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా, సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భద్రతా అనుమతిని రద్దు చేసినట్లు అందులో పేర్కొంది.కాగా, టర్కీకి చెందిన సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ సంస్థకు గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఏజెన్సీ కేటగిరీ కింద 2022 నవంబర్ 21 అనుమతి లభించింది. ఢిల్లీ, ముంబై, చెన్నైతో సహా తొమ్మిది ప్రధాన విమానాశ్రయాలలో కీలకమైన హై సెక్యూరిటీ కార్యకలాపాలకు సెలెబి ఏవియేషన్ బాధ్యత వహిస్తున్నది. గ్రౌండ్ హ్యాండ్లింగ్, కార్గో సర్వీసెస్, ఎయిర్‌సైడ్ ఆపరేషన్స్ వంటి కీలక విధులను ఈ కంపెనీ నిర్వహిస్తున్నది. ఈ కార్యకలాపాలన్నీ జాతీయ భద్రతతో ముడిపడి ఉన్నాయి. ఈ నేపథ్యంలో టర్కీకి చెందిన సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ సంస్థ సెక్యూరిటీ క్లియరెన్స్‌ను భారత్ రద్దు చేసింది.

## రాజీవ్ రహదారిపై లారీని ఢీకొన్న డీసీఎం వ్యాన్....





**అక్షరవేదం/పెద్దపల్లి:** కుందన పెల్లి వద్ద ఉన్న రాజీవ్ రహదారిపై వెళ్తున్న లారీని నిద్ర మత్తులో డీసీఎం డ్రైవర్ లారీ వెనుక భాగాన ఢీకొన్నాడు ఆ సమయంలో ఎడమ వైపు కూర్చున్న మరో వ్యక్తి అక్కడే దూకాడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.డ్రైవర్ కి తలకు గాయమైంది మరో వ్యక్తి అందులోనే ఇరుక్కుపోయాడు రెండు వాహనాల మధ్యలో క్యాబిన్లో ఇరుకున్న విషయం 108 కి తెలపగా, తక్షణమే ప్రమాదం జరిగిన చోటికి 108 వచ్చి గాయపడ్డ వాళ్లని అంబులెన్స్ టెక్నీషియన్ వైద్యం అందిస్తూ గోదావరిఖని గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. సురక్షితంగా ప్రాణప్రయస్థితి నుండి బయటపడ్డారు. ఈ సంఘటన డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే జరిగిందని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి దుబాయ్ వారధి ఆర్థిక సహాయం



**అక్షర వేదం/రాయికల్ మే 15:** రాయికల్ మండల్ రామాజిపేట్ గ్రామంలో గుర్రం వెంకట నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా ఆ విషయాన్ని తెలుసుకొని దుబాయ్ వారధి సంఘం 18500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబ సభ్యులు దుబాయ్ వారధి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దశమందు వెంకటేశ్వర్లు వాసరి రవి మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరి నరేందర్ దుబాయ్ వారధి సభ్యులు పల్లికొండ రాజు, గోపి, నరేష్, దుబాయ్ వారధి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఏడవ వార్డు సమస్యలపై వినతి పత్రం అందజేత



**అక్షర వేదం/కోరుట్ల మే 15:** మెట్ పల్లి పట్టణంలోని 7వ వార్డు హనుమాన్ నగర్ 3వ వీధిలో డ్రె నేజీ వ్యవస్థ పూర్తి కాలేదు.మరి యు సి.సి. రోడ్లు,మిషన్ భగీరథ పైపులు,సిమెం ట్ పైపులు తొలగిం చబడ్డాయి వాటి స్థానంలో కొత్తవి వేయాలని మెట్ పల్లి ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అబ్దుల్ జాకీ ర్ మున్సిపల్ కమీషనర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.మున్సి పల్ కమిషనర్ త్వరలోనే సమస్య లను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ జాకీర్, ఖయ్యూం, నిసార్, ఆసిఫ్, సైఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం



**అక్షర వేదం/కోరుట్ల మే 15:** మెట్ పల్లి డిపోలో డైయల్ యు వర్ డి.ఎం కార్యక్రమం మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రయాణీకు లు నే డు శుక్రవారం రోజున సాయంత్రం 4.00 గంటల నుంచి 5.00 గంటల వరకు డయల్ యువర్ డి. ఎం. ఫో న్ ఇన్ కార్యక్రమం నిర్వయించబ డును.కావున మెట్ పల్లి డిపో పరి దిలో గల ప్రయాణికులందరూ ఈ సదవకాశన్ని వినియోగించుకొని ఈ కార్యక్రమంలో పాల్గొని మీ యొ క్క సమస్యలను తెలుపగలరు మ రియు డిపో అభివృద్ధి కి మీ సల హాలు,సూచనలు అందించవల సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.మీరు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 9959225927 సమయం: సా యంత్రం 4.00 గంటల నుంచి5.00 గంటల వరకు మాత్రమే అని డిపో మేనేజర్ టి. దేవరాజ్ తెలిపారు

## నల్ల నేలపై మెగా జాబ్ మేళా..!

- **చక్కటి అవకాశాన్ని యువత సద్వినియోగ పరుచుకోవాలి: జిల్లా కలెక్టర్, రామగుండం ఎమ్మెల్యే**





**అక్షరవేదం/గోదావరిఖని: మే15:** సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యంలో రామగుండం ఏరియా1,2 ,3 ఏరియా పెద్దపల్లి, మంచిర్యాలజిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు కోసం దాదాపుగా 100కు పైగా కంపెనీలు, 3000పైచిలుకు ఉద్యోగాల కొరకు మెగా జాబ్ మేళా ఈనెల18న ఆదివారం గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని జిఎం డి లలిత్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ అవకాశన్ని నిరుద్యోగ యువత సద్వినియోగించుకోవాలని రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోరారు. ఆర్ జీ. 2 జిఎం బండి వెంకటయ్య, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, డిజిఎం ఎస్టేట్ కుమార్, ఎస్.సి సివిల్ వర ప్రసాద్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి పాల్గొన్నారు.

## బోడుప్పల్ దళితుల భూ సమస్యను పరిష్కరించండి

- **సీఎంను కలిసిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**
- **పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, బోడుప్పల్, మే15:** బోడుప్పల్ నగర మాజీ మేయర్ ఆద్వర్యంలో బోడుప్పల్ లో ఉన్న దళితుల భూ సమస్య పరిష్కారించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలసి చర్చించడం జరిగింది. దీనికి వెంటనే సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ అభివృద్ధి చెందడంతో దళితులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని ల్యాండ్ పుల్లింగ్ క్రింద ప్రభుత్వం లేఅవుట్ చేయగా కొన్ని ఇబ్బందులతో ఆగిపోవడం జరిగింది. దళితుల జీవితాలను దృష్టిలో పెట్టుకుని పరిష్కరించేందుకు సీఎంను కలిసామని త్వరలోనే భూ సమస్య పరిష్కారమవుతుందన్నారు. బోడుప్పల్ నగరాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలేల విగ్రహావిష్కరణ పోస్టర్లు విడుదల



**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి మే 15:** జోగులాంబ గద్వాల జిల్లా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజాసంఘాల నాయకులు మరియు అఖిలపక్ష నాయకులు వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పెద్దదన్వాడ గ్రామంలో ఈనెల 20 తారీఖున మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్ గారు మరియు జ్యోతిరావు పూలేల విగ్రహ ఆవిష్కరణ పోస్టర్లు ఘనంగా విడుదల చేయడం జరిగింది భారతదేశానికి వెన్నెముక భారత రాజ్యాంగం రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారు విగ్రహం మరియు ఈ దేశానికి అన్నగారిన వర్గ జాతులకు విద్యను అందించినటువంటి జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణను అందరు సమక్షంలో గ్రాండ్ సక్సెస్ చేయాలని వివిధ నాయకులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నవారు నాగర్ దొడ్డి వెంకట రాములు, ఆర్ మోహన్ సార్ , కురవ పల్లయ్య, ఇమ్మానియేల్ సార్ గారు, కర్ణాకర్ సార్ శుభను సార్ , ఉప్పెర నరసింహులు, బండారి సునంద్, ప్రవీణ్ కుమార్ శంకర్, కామ్రేడ్ నాగన్న, వివిధ నాయకులు సంఘ నాయకులు అఖిలపక్ష నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఉదయాన్నే ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**అక్షర వేదం/అలంపూర్/ఎర్రవల్లి ,మే 15:** పొద్దు పొద్దుగాల ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే అయిజ మండలం గురుదొడ్డి గ్రామానికి చెందిన భూషణ్ రెడ్డి తన భార్య తిమ్మమ్మ, కుమారుడు జగన్మోహన్ రెడ్డి తో కలిసి బైకుపై పెబ్బేరు మండలం గంగారం గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో ఎర్రవల్లి మండలం జింకలపల్లి స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారిపై వీరి బైకును గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భూషణ్ రెడ్డి భార్య తిమ్మమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. భూషణ్ రెడ్డి మోహన్ రెడ్డికి, కుమారుడు కి తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన హైవే అంబులెన్స్ లో గద్వాల ఆసుపత్రికి తరలించామని హైవే అంబులెన్స్ ఈఎంటి వెంకటేష్, పైలెట్ ప్రవీణ్ గౌడ్ తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



## ఆగని అక్రమ మొరం తవ్వకాలు



**అక్షర వేదం/రాయికల్ మే 15:** మండలంలో అక్రమ మొరం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా యథేచ్ఛగా కొనసాగుతోంది. కొందరు అక్రమార్కులు సహజ సంపదను కొల్లగొట్టి ఆదాయ వనరుగా మార్చుకుంటున్నప్పటికి సంబం ధిత రెవెన్యూ అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరించడం సర్వత్రా అనుమానాలకు తావిస్తుంది. మండలంలోని అల్లీపూర్, సింగార్ రావుపేట్, మండల కేంద్రాన్ని ఆనుకొని వున్న ఇటిక్యాల గ్రామాల్లో నిత్యం వందల సంఖ్యల్లో అక్రమ మొరం తవ్వకాలు జరుగుతున్నాయి. ఏకంగా జెసిబి ల సహాయంతో బహిరంగంగానే విలువైన ప్రకృతి సంపదను అడ్డగోలుగా అక్రమార్కులు కొల్లగొడుతుండడంతో రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతుంది. అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు తవ్వకాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు అనేకంగానే వున్నాయి. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు పట్టా భూములు అని తేడా లేకుండా అనుమతులు లేకుండానే తవ్వకాలు సాగిస్తుండడంతో లక్షల రూపాయల్లో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. ఇప్పటికైనా అక్రమ తవ్వకాలకు అధికారులు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచిచూడాలి.

## డ్రైనేజ్ పూడికతీత పనులను పరిశీలించిన కమిషనర్



**అక్షర వేదం/కోరుట్ల మే15:** మున్సిపల్ కమిషనర్ టి మోహన్ రాబోయే వర్షాకాలం దృశ్య ముందస్తు గామెయిన్ డ్రైనేజ్ పూడికతీత పను లను పరిశీలించినారు కమిషనర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృ శ్య చిన్న కాల్వల నుండి వచ్చే మురికి నీరు మెయిన్ డ్రైనేజ్ లో కలుస్తున్నం దున ముందస్తు అనుమతి గా జెసిబి ద్వారా మెయిన్ డ్రైనేజ్ పూడికతీత ప నులు చేపట్టడం జరుగుతుందని మరి యు ట్రాక్టర్ల ద్వారా వెంటనే చెత్తను లిఫ్ట్ చేయించడం జరుగుతుందని తెలిపా రు.ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి నుంచి వెలువడే చెత్తను మురికి కాలువలో వేయకుండా ఆటోలకు అందివ్వాలని తెలిపినారు ప్ర జలు సహకరిస్తేనే మెట్ పల్లి పట్టణం పరిశు భ్రంగా ఉంటుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇ న్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇం జనీర్ విష్ణు,ముజీబ్, నిజాం, అశోక్, నరేష్,పాల్గొన్నారు

## ఆపరేషన్ సింధూర్ సక్సెస్ అయిన సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర





**అక్షర వేదం/జగిత్యాల మే 15:** భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో పాక్ ఉగ్రవాదంపై భారత సాయుధ బలగాలు సాధించిన విజయం పట్ల జగిత్యాల పట్టణం లో తిరంగ ర్యాలీ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం, భారత్ తో కాల్పుల విరమణకు పాక్ దిగిరావడంతో దేశవ్యాప్తంగా ప్రజలు తిరంగా యాత్ర నిర్వహిస్తున్నారు అని అన్నారు . భారత్ సురక్ష సమితి నాయకులు జాతీయ పతాకాలు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్,అక్కినపెల్లి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్, జనార్ధన్ రెడ్డి, బొయినీ పద్మాకర్, వేముల పోచమల్లు, మ్యానా సుధాకర్, నారెందుల శ్రీనివాస్, గంద్ర ప్రవీణ్ రావు, చంద సుగుణకర్ రావు, బండి సత్యనారాయన, రాజేందర్, ఎడమల వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రావు, రాజేశ్వర్ రావు, వేముల దేవరజం, కొత్తకొండ బాలన్న, కొంద్రు శ్రీనివాస్, ఆర్ ఎస్ ఎస్ వీరన్న, రామచంద్రం , గంగాధర్ , సంపత్ రావు, బొంధుకురీ శ్రీనివాస్, చంద్రశేఖర్, తునికి అంజన్న, పెండం గంగాధర్, మాజీ సర్పంచ్ కరుణాకర్, వి హెచ్ పి జిల్లా కోశాధికారి మమిడల రాములు, వేముల దేవరజం, చీటీ శేఖర్ రావు, చెన్న రత్నాకర్, అంజన్న, పరందం, విఠల్, గదసు భుమన్న , రాపర్తి రవి, గంగాధర్, సిరిపురం గంగారాం, బరతపు లింగారెడ్డి, ముస్కం శ్రీనివాస్ గౌడ్ , సంపత్ రావు , రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభోత్సవం

- **ప్రారంభించిన మాజీ మేయర్ అమర్ సింగ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,మే15:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్లో, మాజీ మేయర్ అమర్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి తో కలిసి, స్థానిక కాలనీ ప్రజల సమక్షంలో నూతన సి సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి తో పాటు, బండి శ్రీనివాస్, స్థానిక కాలనీ వాసులు పాల్గొని, కాలనీ ప్రజలు అమర్ సింగ్ కి మరియు పప్పుల అంజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. రోడ్డు నిర్మాణం వల్ల కాలనీ అభివృద్ధి చెందుతుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు

# ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నాణ్యతలేని త్రాగునీరు



**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి, మే 15:** అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో గత సంవత్సర కాలం నుంచి మిషన్ భగీరథ త్రాగునీరు వల్ల ప్రజలు అనేకమైన ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ మిషన్ భగీరథ త్రాగునీరు సరైన పద్ధతిలో ఫిల్టర్ చేయకపోవడం, వారానికి ఒకసారి మినీ ట్యాంకులను శుభ్రం చేయకపోవడం వల్ల ఆ త్రాగునీరులో బ్యాక్టీరియా ఉండడంవల్ల కలుషితమైన నీరును ప్రజలు త్రాగడంతో ప్రతిరోజు జ్వరంతో, థైరాడ్ తో, జలుబులతో , గుండె జబ్బులతో ఇలా అనేకమైన ఆరోగ్య సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారని ప్రజలు అంటున్నారు, కావున ఉన్నంత అధికారులు నాణ్యత కలిగినమిషన్ భగీరథ త్రాగునీరు ప్రజలకు అందించాలని ప్రజలు కోరుతున్నారు, ప్రజలకు ముఖ్య సూచన నాణ్యత కలిగిన మిషన్ భగీరథ నీరు వచ్చేంతవరకు మిషన్ భగీరథ నీరును తగినంతగా వేడి చేసుకుని త్రాగలరని మనవి

# కెమిస్ట్ డ్రగ్గిస్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక



**అక్షర వేదం/మంథని: మే 15:** మంథని మండల క్రిమిస్ట్,డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కు గురువారం రోజున నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా క్యాతం కుమార్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నూక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చింతపండు రాజు, కోశాధికారిగా కనుకుంట్ల పురుషోత్తం అడిషనల్ సెక్రటరీగా ఆరె కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ అరకాల కోటేశ్వర్,సలహాదారుగా మోత్కూరి శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు జిల్లా క్రిమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ప్రధాన కార్యదర్శి రాజేందర్ కోశాధికారి పి .సతీష్ ల ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన మందులను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించరాదని డూప్లికేట్ మందుల విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. వ్యాపార పరమైన సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యూనియన్ వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతుందని వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ మెడికల్ దుకాణాల యజమానులు జె ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

**● ప్రజాసంఘాలు, సింగరేణి కార్మికసంఘాల ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖనిలో శాంతి ర్యాలీ**

**అక్షరవేదం/గోదావరిఖని: మే15:** కేంద్రప్రభుత్వం, మావోయిస్టుపార్టీతో,శాంతిచర్యలు జరపాలని ఛత్తీస్ ఘడ్ అటవీ ప్రాంతాలో అమలుచేస్తునా కగార్ ఆపరేషన్ ను నిలిపివేయాలని, కేంద్రం కాల్పుల విరమణ ప్రకటించాలని అన్నారు. ఈ మేరకు శాంతి ర్యాలీ గోదావరిఖని లో చౌరస్తా నుండి రీగల్ షూ మార్ట్ సెంటర్ వరకు లక్ష్మీ నగర్ కూడలి తిరుగుతూ చౌరస్తా వరకు శాంతి ర్యాలీ చేపట్టారు. ఆదివాసి ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా 1జనవరి 2024 నుండి ప్రారంభించడం ఆపరేషన్ కగార్ తో ఇప్పటి వరకు 510 మంది ఆదివాసిలు, మావోయిస్టులు బూటకపు ఎన్ కౌంటర్ లు దాడులలో హత్యగా విభజించబడ్డారన్నారు. దేశవ్యాప్తంగా మేధావులు ప్రజాస్వామిక వాదులు వాదులు హక్కుల సంఘాలు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరిపాలనే డిమాండ్ మేరకు మొదటి మావోయిస్టులు మూడు లేఖల ద్వారా యూట్యూబ్ ఇంటర్వ్యూలో ద్వారా శాంతి చర్చలకు మేము సిద్ధమని ఆరు నెలల వరకు కాల్పుల విరమణ పాటిస్తున్నామని ప్రకటించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కూడా శాంతి చర్చల జరగాలని కేంద్రానికి లేఖలు రాస్తామని అన్నారు. వామపక్షాలు గత కొన్ని నెలలుగా శాంతి చర్చలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించలేదని, దేశవ్యాప్తంగా శాంతి చర్చలకు ప్రజలనుండి వస్తున్న ప్రజాస్వామిక డిమాండ్ మేరకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు మావోయిస్టు పార్టీలతో జరపాలని ప్రజా సంఘాలు, సింగరేణి కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసుల పోరాట సంఘ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా మురిమడుగుల మల్లయ్య, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పౌర హక్కుల సంఘం మాదన కుమారస్వామి, ఉప్పులేటి పర్వతాలు, గూడూరు లవన్ కుమార్, రత్నకుమార్, వేల్పుల కుమారస్వామి, ఎస్ సమ్మక్క, ఎస్.కె పహిముదా, లలిత, మహమ్మదీన్, రహీం, దుర్గం నగేష్, ముడిమడుగుల సురేష్, వై యాదయ్య, ఎం సురేష్, సిహెచ్ కృష్ణ కుమార్, ఐ కృష్ణ, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు, ఈ నరేష్, కే విశ్వనాథం, ఎస్ రవీందర్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సింగరేణిలో సమ్మెను జయప్రదం చేయండి: జేపీసీ

**● కార్మిక హక్కుల రక్షణ సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు సమ్మెలో యువ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది**



**అక్షరవేదం/గోదావరిఖని: మే15:** సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక హెచ్ఎంఎస్, టిఎస్ యుఎస్, ఐఎఫ్టియు, టిఎన్టియుసి, ఏఐఎఫ్టియు ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈనెల 20న కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను సింగరేణిలో కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో కార్మిక సంఘాలు కార్మిక హక్కుల కొరకు పోరాడి 44 లేబర్ చట్టాలను సాధించుకున్నారని వాటిని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ కు ఆద్యం వస్తు ప్రైవేట్ కాంట్రాక్టీకరణను ప్రోత్సహిస్తూ ఆదోని అంబానీలకు బుగ్గుసంస్థలం కట్టబెట్టే యోజనలో ప్రైవేటు యాజమాన్యాలకు అడ్డుగా ఉన్న కార్మిక హక్కులను కాలర్ వస్తూ 44 చట్టాలను 29గా కుదించి నాలుగు లేబర్ కోడ్ లు గా చేయాలని కేంద్ర ప్రభుత్వ కుట్రను వ్యతిరేకించాలని, 24 జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల నారాయణ, ఐ కృష్ణ, ఈ నరేష్, మిట్టపల్లి కుమారస్వామి, నిమ్మకాయల ఏడుకొండలు సల్ల రవీందర్, జి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో బజారునపడ్డ చిరు వ్యాపారులు..

**● ఇరైవైఏళ్ల చిరు బతుకుల నోట్లో మట్టి.. ● కళ్లేదుటే నేలమట్టమైన దుకాణాలు..**



**అక్షరవేదం/గోదావరిఖని: మే15:** నిన్న, మొన్న కాదు 20ఏళ్లుగా గోదావరిఖని బస్టాండ్ సమీపంలో హెూటళ్లు, పాన్ టేలాలు పెట్టుకొని జీవిస్తున్న చిరు వ్యాపారులు ఒక్కసారిగా బజారున పడ్డారు. సర్వీస్ రోడ్డు అభివృద్ధి పేరుతో సింగరేణి, మున్సిపల్, పోలీసులు అధికారులు ఉదయం నుండే రెండు రోజులుగా దుకాణాలు కాలి చేయాలని ఆదేశించారు. నేడు పూర్తిస్థాయిలో సుమారు 30 దుకాణాలు నేలమట్టం చేశారు. దీంతో చిరు వ్యాపారులు బజారున పడ్డారు. రేపటి నుండి బతుకుడెట్ల అంటూ ముల్లెమూట సర్దుకున్నారు. ఇన్నాళ్లు అన్నం పెట్టిన దుకాణాలు కళ్లెదుటే నేలమట్టం అవుతుంటే బరువెక్కిన గుండెలతో వ్యాపారులు లబోదిబోమన్నారు.సర్వీస్ రోడ్డు కోసమని అర్ధాంతరంగా దుకాణాల నేలమట్టం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులను చిరు వ్యాపారులు అభ్యర్థిస్తున్నారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ప్రపంచ రికార్డు పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర వేదం/హైదరాబాద్, మే 15:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోపాల్ రెడ్డి నేతృత్వంలో జి.వి.ఆర్. కారాటే అకాడమీ ఆధ్వర్యంలో జరగనున్న ఆరో ప్రపంచ రికార్డు ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పదకొండవ సంవత్సరం సందర్భంగా నిర్వహించబడుతున్న విశిష్ట కార్యక్రమం. ప్రతి బేసి సంవత్సరంలో ప్రపంచ రికార్డు సృష్టించాలనే సంకల్పంతో జి. అమృత రెడ్డి,జి.ఘణ సంతోషిని రెడ్డి అనే ఇద్దరు సహోదరీలు గత ఐదు ప్రపంచ రికార్డులను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ఏడాది వారు పదకొండు అధ్యాయాలు,121 స్వీయ రక్షణ సాంకేతికతలను కేవలం పదకొండు నిమిషాల్లో ప్రదర్శించనున్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా మొట్టమొదటి సారిగా జరిగే విభిన్నమైన రికార్డు ప్రయత్నంగా నిలవనుంది. ఈ కార్యక్రమం మే 25 ఉదయం 10:30 గంటలకు, నారాయణగూడలోని జి.వి.ఆర్. కారాటే అకాడమీ ప్రాంగణంలో నిర్వహించబడుతుంది. ఈ వేడుకకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ భారతదేశ ప్రధాన సమన్వయకర్త బింగి నరేందర్ గౌడ్,లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ సమన్వయకర్త డాక్టర్ ఎం. విజయలక్ష్మి గౌరవ అతిథులుగా హాజరవుతారని నిర్వాహకులు గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జి.వి.ఆర్. కారాటే అకాడమీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించవచ్చు అని తెలిపారు.

# మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర బృందం వారి వైద్య శిబిరం




**అక్షర వేదం/కాటారం, మే 15:** కాటారం మండలంలోని గంగారం క్రాస్ రోడ్ బూడిదపల్లిలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డీ ఎం ఏచ్ ఓ మధుసూదన్ ఆధ్వర్యంలో వైద్య కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఎం పి ఎచ్ ఏ మనో రామ మాట్లాడుతూ శ్రీకాళేశ్వర ముక్తేశ్వర దేవస్థాన పుష్కరాల సందర్భంగా ఏర్పరచబడిన ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవలాని సూచించారు ఇక్కడ బి పి, జ్వరం, ఓ ఆర్ ఎస్ పలు విధమైన మెడిసిన్ ఉందని వారు తెలియజేశారు. ఈ రోజు నుండి ప్రారంభమైన పుష్కరలు పూర్తయ్యేంతవరకు క్యాంపు ఉంటుందన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ సి ఏచ్ లక్ష్మి పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలలో సిఎంతో రామగుండం ఎమ్మెల్యే



**అక్షరవేదం/గోదావరిఖని: మే15:** భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. భక్తులు ప్రజలు పాల్గొని సరస్వతి పుష్కరాల్లో అధిక సంఖ్యలో పాల్గొని ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసిందని సౌకర్యం కూడా ప్రత్యేకంగా మహిళలకు ఆర్టీసీ ప్రత్యేక సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత అధికారులు, ఆలయ అర్చకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల టాపర్‌గా సురేష్..!



**అక్షరవేదం/రామగుండం: మే15:** ఇటీవల వెలువడిన సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలలో ఎన్టిపిసికి చెందిన విద్యార్థి సుహాస్ సత్తా చాటాడు. ఆర్ ఎఫ్‌సిఎల్ శ్రీ చైతన్య పాఠశాలలో చదువు తున్న సుహాస్ 480/500 మార్కులు సాధించి పాఠశాలలో టాప్ త్రీ గా నిలిచాడు. గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు సత్యం దంపతులు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

# 20న జరగబోయే భారతదేశ వ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలి

**- యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎన్టీయుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్**

**అక్షరవేదం/యాదాద్రి భువనగిరి జిల్లా మే15:** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడు లను రద్దు చేయాలని కోరుతూ మే 20వ తేదీన భారతదేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎన్టీయుసి ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రమును జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏంఏ ఎజాజ్ పాల్గొని కరపత్రమును ఆవిష్కరించి మాట్లాడుతూ ఏదైతే రైతు వ్యతిరేక చట్టాలను తిప్పి కొట్టిన స్ఫూర్తితోనే, కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను సైతం వెనక్కి తీసుకునేంతవరకు ఐఎన్టీయుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీతో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలు మూతపడి దేశంలో నిరుద్యోగం పెరిగిందని అన్నారు. కార్మిక హక్కులను హరించేందుకే ఈ లేబర్ కోర్టులను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్మిక వ్యతిరేక కోడ్ లను రద్దు చేసే వరకు, కార్మికులు చేపట్టే ప్రతి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సహకారం ఉంటుందని తెలిపారు. పట్టణ కాంగ్రెస్పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ మాట్లాడుతూ కార్మిక సంఘం నాయకులు రాజీలేని పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడులను తేవడం ఆన్యాయమని అన్నారు. కార్మికుల హక్కులను హరించి, కార్పోరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం ఎన్డీఏ ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. ఐఎన్టీయుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ మాట్లాడుతూ 20న జరిగే సార్వత్రిక సమ్మెలో సంఘటిత, అసంగటిత కార్మికులు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి 327 జిల్లా అధ్యక్షులు సుంకు సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూడల రాజశేఖర్ గౌడ్,ఆటో యూనియన్ నాయకులు కొరుటూరు సిద్ధులు, భవన నిర్మాణ సంఘ నాయకులు ఆలెటి వెంకటేష్, మున్సిపల్ విభాగం నాయకులు సిహెచ్ యాదగిరి,కె మల్లేష్,జి జెమ్మయ్యా,కె రమేష్‌లు పాల్గొన్నారు.



# అకారణంగా దళితుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

● ఎమ్ఆర్‌పిఎస్ మలహార్రావు మండల అధ్యక్షులు




అక్షర వేదం/మలహార్ రావు, మే 15 : మండలంలో బుధవారం రోజునా ప్రభుత్వానికి వ్యతిరేకంగ్గా ఏ ధర్నా చేయకున్నా మీటింగ్ లాంటి కార్యక్రమాలు చేపట్టకపోయినా నిన్న తెల్లవారు జామున ఉదయం నాలుగు గంటలకు దళిత కుటుంబాల్లో చొరబడి, నారా రమేష్, మంత్రి రాజబాపు లను వివిధ జిల్లాలోని దళిత బంధు లబ్ది దారులను, ముందస్తూ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్టు చెప్పడం జరిగింది. ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో చెప్పకుండ మాకు ముందస్తూ నోటిష్ ఇవ్వకుండా అరెస్ట్ చేయడం ఇంతవరకు సమంజసమని, ఏ పార్టీ అయినా దళితులను అనగాతోక్కడమే అ పార్టీల మెనూ ఫెస్టోలో రాసుకున్నాయా అని ఈ ప్రభుత్వంపై తీవ్రంగ ద్వాజమెత్తడం జరిగింది, మా ఖాతాలో జమ అయి ఉన్న దళిత బందు నిధులను ఇవ్వకుండా దళితుల పై ఉక్కు పాదం మోపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి,రాబోవు రోజుల్లో తెలంగాణాలోని మొత్తం, మా దళిత జాతి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చేస్తుందని, ఏ పార్టీలో ఉన్న దళితులు దళితులే అని ఇకనైనా ఈ ప్రభుత్వం దళిత బందు నిధులు విడుదల చేయలని, ఒక వేల చేయకుంటే మా దళిత జాతి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని మట్టి కారిపిస్తామని, రాబోవు రోజుల్లో మేం చేయబోయే కార్యక్రమాలకు తగిన మూల్యం చెల్లించక తప్పదని ఈ ప్రభుత్వాన్ని మంత్రి రాజబాబు అనడం జరిగింది.

# ఆపద్బాంధవుడు ఈ భానుడు

● తుంగతుర్తి రవికి "సేవారత్న" అవార్డు ● ఆర్.వి ఫౌండేషన్ సేవలకు గుర్తించి అవార్డు ప్రదానం చేసిన, అక్షిత ఫౌండేషన్ మరియు నటరాజ అకాడమీ.. ● ఘనంగా రవీంద్ర భారతిలో నటరాజ్ అకాడమీ 17వ వార్షికోత్సవ వేడుకలు...





అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి,మే15: సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన తుంగతుర్తి రవి"మానవసేవే మాధవసేవ"గా భావించి ఆపదలో ఉన్న వారికి అండగా ఉండాలని దృఢ సంకల్పంతో ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు,అనాథ పిల్లలకు పుస్తకాలు,బట్టల పంపిణీ,మండు వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు, వరద బాధితులకు నిత్యవసర సరుకులు, కోవిడ్ సమయంలో నిత్యం అన్నదానం,నిత్యవసర సరుకుల పంపిణీ,యువకులకు క్రీడా పోటీలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు తుంగతుర్తి రవి. తుంగతుర్తి రవి సమాజ సేవలను గుర్తించి నటరాజ్ అకాడమీ 17వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా తుంగతుర్తి రవిని "సేవా రత్న" అవార్డుతో ఘనంగా సత్కరించింది.హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రధాన ఆడిటోరియంలో నటరాజ్ అకాడమీ,అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొని తుంగతుర్తి రవిని అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మనకున్న దానిలో నలుగురికి సహాయ పడాలని, మన వంతు సామాజిక బాధ్యతగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్విరామంగా నిర్వహిస్తున్నామని, తనను సేవా రత్న అవార్డుతో సత్కరించిన నటరాజ అకాడమీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ అవార్డు మరింత ఉత్సాహాన్ని కలిగించిందని తుంగతుర్తి రవి అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వహకులు అక్షిత ఫౌండేషన్ సభ్యులు మరియు నటరాజ్ అకాడమీ సభ్యులు,కళాకారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# మే 20 తారీకు జరుగు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి..

అక్షర వేదం/కాసిపేట: మంచిర్యాల జిల్లా కాసిపేట మండల : కాసిపేట -2వగని పై జె ఎస్ సి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించరూ. ఈ కార్యక్రమంలో. ఏ ఐ టి యు సి ఐ ఎన్ టి యు సి, సిఐటియు టీబీజీకేస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం బడ పెట్టుబడిదారులకు కొ మ్ము కాస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటీకరణ చేస్తూ 44 చట్టాలలో 29 చట్టాలను 4 కోడ్ లుగా మార్చి పార్లమెంటులో ఆమోదించరు. ఆ చట్టాలు అమలులోకి వస్తే యావత్ భారతదేశం లో నివసిస్తున్న కార్మిక వర్గానికి అన్యాయం జరుగుతుంది పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టలను కార్మికుల శ్రమను సంపాదన కార్పోరేట్ శక్తులకు కట్ట పెట్టడానికి ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కార్మికులను బానిసగా మార్చే చట్టాలకు వ్యతిరేకంగా మే 20 తారీకున జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయవలసిందిగా కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, నరసయ్య వెంకటేష్ మిగతా కమిటీ సభ్యులు, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య, సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగమణి గోపాల్, టీబీజీకేఎస్ సారంగపాణి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.




# మొదటిరోజు జరిగిన సరస్వతి పుష్కరాలకి వచ్చిన ముఖ్యమంత్రి



అక్షర వేదం/కాళేశ్వరం: మే 15 : తెలంగాణ దక్షిణ కాశి కాళేశ్వరంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాలు మే 15 నుండి 26 వరకు పవిత్ర సరస్వతీ పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, కలిసి త్రివేణి సంగమంకు చేరుకున్న బృందం ఘనంగా స్వాగతం పలికిన వేదపండితులు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, దేవదయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ రాహుల్ శర్మ తదితరులు అనంతరం త్రివేణి సంగమం ఒడ్డున ఏర్పాటు చేసిన పదిహేడు అడుగుల సరస్వతీ మాత విగ్రహం, రెండు వైపుల చతుర్వేద మూర్తుల విగ్రహాలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పార్లమెంట్, శాసన మండలి, శాసన సభ్యులు పాల్గొన్నారు.

# దళిత ఎంపీ అని చిన్నచూపు

● అ మర్యాదకరంగ స్వాగత తోరణాలు



అక్షర వేదం/కాటారం : మే 15 : ప్రభుత్వ ప్రజల సొమ్ముతో నిర్వహిస్తున్న కాలేశ్వరం సరస్వతీ పుష్కరాల స్వాగత ఫ్లెక్సీలు కటౌట్ లలో దళిత వర్గానికి చెందిన మంత్రి గడ్డం వంశీ కృష్ణ ఫోటో పెట్టకపోవడం దళిత జాతిని అవమాన పరచడమే, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నానని మైకుల్లో ఊదరగొట్టే మంత్రి శ్రీధర్ బాబు కి ఫ్లెక్సీ లలో కటౌట్ లలో గడ్డం వంశీ కృష్ణ ఫోటో పెట్టకుండా ప్రజల సొమ్ముతో నిర్వహించే, కార్యక్రమానికి ఆయన ఏదో ఇంట్లో సొమ్ముతో నిర్వహిస్తున్నట్టు నచ్చిన వారి ఫోటోలను మాత్రమే దేవాదాయ శాఖ వారు ఫ్లెక్సీ లలో పెట్టి ఫ్లెక్సీలు కొట్టించడం మా దళిత జాతిని అవమాన పరచడమేనని, ఇది పార్టీ వ్యవహారం కాదని దళిత జాతి నంతటిని చిన్న చూపుతో చూడడమేనని ఇలాంటి చర్యలు దళితుల పట్ల వ్యవహరించడం సబబు కాదని. మరొకసారి ఈ పద్ధతిని కొనసాగిస్తే ప్రత్యక్షంగా వారి విలువను కోల్పోతారని ప్రోటోకాల్ పాటించాలని లేకుంటే దళిత నాయకుడు గడ్డం వంశీ కోసం పార్టీలకతీతంగా పోరాటం చేయుటకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నాము. కాటారం దళిత నాయకుడు జక్కు శ్రావణ్ డిమాండ్ చేశారు.

# మా ఊరిని బ్రతికించండి సారు...

అక్షర వేదం/తాండూర్: మంచిర్యాల జిల్లా తాండూర్ మండల మట్టి కుప్పల కింద నాలుగు తరాల జ్ఞాపకాలను పూడ్చకుండా మా ఊరిని బ్రతికించండని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని మాదారం గ్రామ ప్రజలు వేడుకున్నారు. బుధవారం సాయంత్రం మాదారం గ్రామపంచాయతీ లోని పోచంపల్లి గ్రామం కి వచ్చిన ఎమ్మెల్యేకి మాదారం గ్రామ ప్రజలు మాదారం గ్రామం భవిష్యత్తు కోసం వినతి పత్రం ఇచ్చారు. సింగరేణి సంస్థ ఎంవికే ఓపెన్ కాస్ట్ లో భాగంగా వెలికి తీసిన మట్టిని మాదారం గ్రామంలో పోయడానికి సర్వే చేస్తుంది అనే ఊహగానాల నేపథ్యంలో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇచ్చి గ్రామాన్ని కాపాడాలని వేడుకున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి మాదారం క్వార్టర్లలో నివసిస్తున్న మాజీ కార్మికులకు, కార్మికేతరులకు క్వార్టర్లను కేటాయించి, పట్టాలు ఇవ్వాల్సిందిగా కోరారు. దీనికిగాను ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందిస్తూ త్వరలో సీఎండీతో చర్చించి మీ సమస్యకు పరిష్కారం చూపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ సూరం దామోదర్ రెడ్డి, జిపి ఫ్లోర్ లీడర్ కుష్ణ పెల్లి లక్ష్మణ్, మాజీ వార్డ్ సభ్యులు గొర్లపల్లి బానేష్,గ్రామ కాంగ్రెస్ నాయకులు మీనుగు క్రిష్ణ,శ్రీనివాస్,సత్యనారాయణ పాల్గొన్నారు.



# కాశీతో సమానమైన కాలేశ్వరం పుణ్యక్షేత్రం గురించిన మంత్రి ప్రసంగం

అక్షర వేదం/కాళేశ్వరం : మే 15 : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దేవాదాయ శాఖ మంత్రి ప్రత్యేక కృషి వల్ల ఈ రోజు పుష్కరాలను అంగ రంగ వైభవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. మొట్టమొదటి సారి కాశిలో ఏవిధంగా హారతి ఇస్తారో సరస్వతి హారతి కాళేశ్వరంలో చేయాలని ముఖ్యమంత్రి సూచన మేరకు కాశి నుండి పండితులను ప్రత్యేకంగా రప్పించడం జరిగిందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం టెంట్ సిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అన్ని శాఖల సమన్వయంతో రాబోవు 11 రోజుల పాటు జరిగే పుష్కరాలను విజయ వంతంగా నిర్వహించ బోతున్నామని అన్నారు. మాదవానంద సరస్వతి సూచన మేరకు దేవాలయాల పవిత్రను కాపాడాలని కోరారు.ముఖ్య మంత్రి సూచనల మేరకు ఈరోజు కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలను నిర్వహిస్తున్నామని, పెద్ద చరిత్ర కలిగిన కాళేశ్వరానికి మాస్టర్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయించాలని కోరారు. గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు చేయాలని సీఎంను కోరారు.మారుమూల ప్రాంతం అయిన కాళేశ్వరం టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాలని కోరారు.20 సంవత్సరాల కాలంలో పెండింగ్ ఉన్న చిన్న కాళేశ్వర ప్రాజెక్ట్ పనుల ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ వల్ల విజయ వంతంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, మళ్ళీ ఒక్క సారి ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి రావాలని కోరుతున్నామని



తెలిపారు.తన తండ్రి శ్రీపాదరావు ఆశయాల మేరకు నియోజక వర్గం అభివృద్ధి చేస్తున్నామని,సీఎం ప్రత్యేక చొరవతో ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో 3 కోట్ల రూపాయలుతో బస్టాండ్ నిర్మాణానికి నిధులు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూపుష్కరాలను అంగరంగ వైభవంగా జరగాలని గొప్ప సంకల్పంతో ఈరోజు పుష్కరాలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. దేశంలో ఇతర రాష్ట్రాలు తెలంగాణను చూస్తున్నాయని,గతంలో ఎన్నడు లేని విధంగా గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి వల్ల భక్తుల సౌకర్యార్థం సరస్వతి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. దేవాదాయశాఖ తో పాటు ఇతర శాఖల అధికారులు ఎంతో గొప్పగా ఏర్పాట్లు చేశారని అభినందించారు.తెలంగాణ రాష్ట్రంలో సరస్వతి పుష్కరాలను గగనంగా నిర్వహించి కుంటున్నామని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో వచ్చే గోదావరి, ప్రాణహిత , కృష్ణ పుష్కరాలు, మేడారం జాతరలను ఘనంగా నిర్వహించబోతున్నామని అన్నారు. భక్తుల వేసవి దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని గోదావరి పరిసరాల్లో భక్తులు స్నానాలు చేసి వ్యర్థాలను గోదావరిలోను, పరిసరాల్లో వేయకుండా పరిశుభ్రత పాటించాలని కోరారు.అధికారులు మిగిలిన 111 జరగబోయే కార్యక్రమాలను నిబద్ధతతో పని చేసి పుష్కరాలను విజయవంతం చేయాలని.సూచించారు. భక్తుల పుష్కర స్నానం చేసి క్షేమంగా ఇంటికి చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇంత పెద్ద పెద్ద ఎత్తున పుష్కరాలకు ఏర్పాట్లు చేసిన అధికారుల ను అభినందించారు. గండ్ర సత్యనారాయణరావు, మక్కన్ సింగ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ వినయ్ క్రిష్ణా రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు, ఎస్పి కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.అనంతరం కాశీ పండితులు 45 నిమిషాల పాటు నిర్వహించిన సరస్వతి నవరత్న హారతి కార్యక్రమాన్ని వీక్షించారు. పేల్చిన బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# దళిత ఎంపీని అవమానించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

అక్షరవేదం/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: మే15: సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో ప్రింట్ చేయించిన ఫ్లెక్సీలలో ప్రోటోకాల్ పాటించకుండా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పొటోను పెట్టకుండా అవమానించిన దేవాదాయ శాఖ ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ లీడర్ పి.మల్లికార్జున్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాళేశ్వరం వద్ద జరుగుతున్న సరస్వతీ పుష్కరాలు పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గ పరిధిలోనే జరుగుతున్నాయనే విషయం తెలిసినప్పటికీ ఈ ప్రాంతానికి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్డం వంశీకృష్ణ దళితుడైనందుకే దేవాదాయ శాఖ ఆఫీసర్లు ఆయనకు కనీస సమాచారం ఇవ్వకుండా, పొటోను ఫ్లెక్సీలలో ఏర్పాటు చేయలేదని ఆయన పేర్కొన్నారు. దళిత ఎంపీ పట్ల వివక్ష చూపుతున్న దేవాదాయ శాఖతో పాటు ఇతర శాఖల ఆఫీసర్లపై కూడా చర్యలు తీసుకోవాలని, ఈ విషయం లో పార్లమెంట్ ప్రోటోకాల్ విభాగం జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.



## కార్మికుల వ్యతిరేక సమ్మెను జయప్రదం చేయండి: జేఏసీ నాయకుల పిలుపు



**అక్షర వేదం/8 వ కాలనీ:** కార్మికుల హక్కులను కాలరాయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా తలపెట్టిన ఒక్క రోజు టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్ పిలుపునిచ్చారు. ఎస్ అండ్ డీ, వర్క్ షాప్ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... యూనియన్లకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క కార్మికుడు కార్మికుల హక్కుల సాధనకై, సంస్థ పరిరక్షణకై సమ్మెలో పాల్గొని సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల బలం ఏంటో తెలియజేయాలని అన్నారు. సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి కార్మిక హక్కులను కాపాడుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సెంట్రల్ ఉపాధ్యక్షుడు ప్రకాష్, సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ కందుకూరు రాజారత్నం, ఐఎన్టీయూసీ అటుకుల రవీందర్ రెడ్డి,టీబీజీకేఎస్ శ్రీనివాస్,సీఐటీయూ కుంట ప్రవీణ్,ఐఎఫ్టీయూ విశ్వనాథ్,జాక్ నాయకులు ఎస్ అండ్ డి ఇంచార్జ్ రాజసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సుందరిమణులకు ఘన స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా మే15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట లోని యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి గురువారం రోజు విచ్చేసిన ప్రపంచం సుందరీమణులకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య-అనిత దంపతులు ఘన స్వాగతం పలికినారు.మరియు యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## గోవుల అక్రమ రవాణా కార్యక్రమం



**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా మే 15:** బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణా నిర్మూలన కోసం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంబాలపల్లి గ్రామంలో రూరల్ సీఐ సర్వయ్య పోలీస్ చెక్పోస్ట్ ఏర్పాటు చేయనైనది. రూరల్ సీఐ సర్వయ్య, రూరల్ ఎస్సై వి దీపిక, ప్రొబేషనరీ ఎస్ఐ పి. నరేష్, హెడ్ కానిస్టేబుల్ వీరన్న, కానిస్టేబుళ్లు విజయ్, బాలరాజు, సోమల్లు, సురేష్ పాల్గొన్నారు.

## సుఖ్ దేవ్ ఆశయాలను నెరవేరుద్దాం: డాక్టర్ నాగరాజు కందుల

**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా మే 15:** 15 మే 2025న గురువారం రోజున భారత స్వాతంత్ర్య సమరయోధులు హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ సభ్యులు ,నౌజవాన్ సభ సభ్యులు సుఖ్ దేవ్ థాపర్ 118 వ జయంతిని నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ సుఖ్ దేవ్ స్వేచ్ఛ , స్వాతంత్ర్యం , స్వపరిపాలన, అంటరానితనాన్ని నిర్మూలన కోసం భగత్ సింగ్ స్థాపించిన నౌ జవాన్ సభ ద్వారా విప్లవ యోధులను తయారుచేసిన ధైర్యశాలి సుఖ్దేవ్ అని,స్వాతంత్ర్య సమరయోధుల యొక్క జీవిత గాథలు యువకులలో దేశభక్తికి పెంపొందిస్తాయిని, మహనీయుల యొక్క త్యాగ ఫలితంగానే ఈ రోజు మనమందరం ఈపున్య భూమిలో జీవిస్తున్నామని తెలియజేస్తూ పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి కురియావుల గంగాధర్, కోశాధికారి మైసరోహిత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ జాయింట్ సెక్రటరీ వోబ్బిలి శెట్టి రామకృష్ణ, మండల నిఖిల్, ప్రశాంత్, మోహన్, అంబాల రాజశేఖర్, మాస్టర్ రుద్రాన్ కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులు పెంచకుండా చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ కి వినతి పత్రం
- “బి” కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలి
- డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న కళాశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి




**అక్షర వేదం/హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మే15:** గురువారం నాడు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు చేస్తున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యామండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్టలక్ష్మణ్ మాట్లాడుతూ.రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి బీటెక్ ఫీజులు పెంచాలని టీజిఎఫ్ఆర్సి ముందు పెట్టిన ప్రతిపాదనలను ఉన్నత విద్యామండలి, టీజిఎఫ్ఆర్సి, తిరస్కరించాలని, ఒక్కో కళాశాల వారు ప్రస్తుతం ఉన్న ఫీజులో 50% పైగా ఫీజులు పెంచాలని ప్రతిపాదించడం దారుణమని,ఇప్పటికే ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజుల దోపిడి చేస్తున్నాయని , ఇంజనీరింగ్ విద్యను పూర్తిగా వ్యాపారమయంగా మార్చారని యాజమాన్యకోట సీట్లను లక్షలాది రూపాయలకు అమ్ముకుంటూ విద్యా వ్యాపారం చేస్తున్నాయని, డిమాండ్ ఉన్న కోర్సు సీట్లకు ఇష్టానుసారంగా భారిగా ఫీజులు పెంచుతున్నారని, సీట్లను బ్లాక్ లో పెడుతూ మెరిట్ విద్యార్థులకు ఇవ్వకుండా లక్షల రూపాయల ఫీజులు కట్టేవారికి సీట్లు ఇస్తున్నారని కొన్ని కోర్సులకు విఫరీతమైన డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఆ సీట్లకు అడ్మీషన్ల కొరత సృష్టించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయల ఫీజులు రాబడుతున్నారు.రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్య పేదవారికి అందే అవకాశం లేకుండా పోతుందని ఇంజనీరింగ్ కళాశాలలు యాజమాన్య సీట్ల భర్తీలో భారీగా అక్రమాలు చేస్తున్నాయని అనేక ఇంజనీరింగ్ కళాశాలలు నిబంధనలు పాటించడం లేదని అధికారులు తనిఖీలకు వెళ్ళే సమయంలోనే విద్యార్హత కలిగిన టీచింగ్ సిబ్బందిని తాత్కాలికంగా నియమించుకుంటూ, లేని సౌకర్యాలను ఉన్నట్టుగా చూపిస్తూన్నారని,తనిఖీల అనంతరం విద్యార్హత లేనివారితో కళాశాలలు నిర్వాహణ చేస్తూ, పలు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాలల ఫీజుల దోపిడీని నియంత్రించాలని, ఇంజనీరింగ్ కళాశాలల వారు చేసిన ఫీజుల పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం, విద్యాశాఖ తిరస్కరించి ఇంజనీరింగ్ విద్య అందరికీ అందుబాటులో ఉండే ఫీజులను నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, గ్యార నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామిడి వంశీవర్ధన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలి

- అధికారులు పూర్తి నిబద్ధతతో,బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు



**అక్షర వేదం/గద్వాల ,మే 15:** గురువారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,వివిధ శాఖల అధికారులతో కలసి పాల్గొని రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. బీచుపల్లి నుంచి పుల్లూర్ జంక్షన్ వరకు ప్రమాద ప్రాంతాలను బ్లాక్ స్పాట్ గుర్తించి, వాటిపై సోమవారం నాటికి పోలీసు, జాతీయ రహదారుల అధికారులతో సంయుక్త పరిశీలన జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎర్రవల్లి నుండి గద్వాల వరకు ప్రమాద సూచిక బోర్డులు, హెచ్చరికల గుర్తులు, కల్వర్టుల మరమ్మతులు చేయాలని ఆర్ అండ్ బి శాఖను ఆదేశించారు. గద్వాల నుంచి రాయచూర్ మార్గంలో ఉన్న స్పీడ్ బ్రేకర్లు ఎత్తుగా ఉండటంతో ప్రమాదాలకు అవకాశమున్నదని, వాటిని ప్రమాణాలతో అనుగుణంగా సవరించాలని,వాహనదారులకు భద్రతతో పాటు సౌలభ్యం కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద రాత్రి వేళల్లో సరైన వెలుతురు,స్పష్టమైన సైన్‌బోర్డులు, బారికేడింగ్ ఉండేలా చూడాలని ఆదేశించారు. చెక్ పోస్ట్ ల వద్ద వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు సమతలంగా ఉండేలా, పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ మంచి వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. అవసరం మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను మరమ్మతులు చేపట్టాలని అన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు పోలీసు అధికారులే కాకుండా సంఘటన స్థలానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కూడా హాజరయ్యేలా చూడాలని, దీనివల్ల ప్రమాదానికి గల కారణాలు విశ్లేషించుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన నివారణ చర్యలు తీసుకొనుటకు వీలు కలుగుతుందన్నారు. తాత్కాలిక మరమ్మతుల కొరకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. హైవే పక్కన, జములమ్మ రోడ్డులో ఉన్న మద్యం దుకాణాలు, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఎక్సైజ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రమాదాల ప్రాంతాలలో వెంటనే అంబులెన్సులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. పోలీస్, ఆర్ %ు% బీ, ఆర్ %ు% బి, పంచాయతీ రాజ్,జాతీయ రహదారుల వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,ప్రజల ప్రాణభద్రతకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగించి రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మద్యం సేవించి వాహనం నడిపే వారి పై నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని,హెల్మెట్ ధరించకపోవడం, వేగం మించడం,ఓవర్ స్పీడ్,మైనర్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశంలో డిఎస్పీ మొగలయ్య, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, పంచాయతీరాజ్ పి.ఆర్ దామోదర్ రావు, జిల్లా రవాణా అధికారి వెంకట్ రమణ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిద్దప్ప, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ హిమాన్షు గుప్త , తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో 58 కోట్ల 43లక్షలతో అభివృద్ధి పనులు పూర్తి చేశాం

- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- నగరంలో డార్క్ స్పాట్ లేకుండా 352 నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు
- కార్పోరేషన్ పరిధిలో 45 కోట్లతో నూతన సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం
- పారిశుధ్య నిర్వహణ మెరుగుపరిచేలా నూతన వాహనాలు పరికరాల కొనుగోలు

**అక్షరవేదం/గోదావరిఖని: మే15:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులపై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.రామగుండం నగరంలో గత సంవత్సర కాలంలో 58కోట్ల 43 లక్షల విలువగల అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి తెలిపారు.15వ ఆర్థిక సంఘం ద్వారా 9 కోట్ల 64 లక్షల రూపాయలు, ఎల్.ఆర్.ఎస్ ఇంట్రెస్ట్ ఫండ్స్ క్రింద 84 లక్షల రూపాయలు, 14వ ఆర్థిక సంఘం క్రింద 50 లక్షల రూపాయలు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి క్రింద 45 కోట్ల రూపాయలు, ప్రత్యేక అభివృద్ధి కింద కోటి 84 లక్షల రూపాయలు, వరద సహాయ నిధుల కింద 65 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసామని అన్నారు. నగరంలో డార్క్ స్పాట్ లేకుండా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు. త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు నూతన డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగించి 80లక్షల రూపాయలతో 8 ట్రాక్టర్లు, 65 లక్షల 50వేల రూపాయలతో 8 ట్రాలీలు, 47 లక్షల రూపాయలతో 5 ట్రాక్టర్ విత్ ట్రాలీలను, 76 లక్షల రూపాయలతో 2 జేసిబీ లను మెరుగ్గా పారిశుధ్యం నిర్వహించేందుకు కొనుగోలు చేశామని తెలిపారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన భద్రత సామాగ్రి కోసం 4 లక్షల 50 వేలు ఖర్చు చేశామని అన్నారు. 83 లక్షల రూపాయలతో డ్రై రిసోర్స్ కేంద్రం, 5 ఇంక్లైన్ కాలనీ వద్ద కోటి 43 లక్షల రూపాయలతో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. 4కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రామగుండం నగరంలో నీటి సరఫరా కనెక్షన్స్ అవసరమైన డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ వేయడం వంటి పనులు పూర్తి చేశామని అన్నారు. రామగుండం నగరంలో డార్క్ స్పాట్ ఉండకుండా ఎల్ఆర్ఎస్ వడ్డీ సొమ్మును వినియోగించి 20లక్షల రూపాయలతో స్ట్రీట్ లైట్స్, 25 లక్షల రూపాయలతో 400 ఎల్ఈడి లైట్స్, 36 లక్షల రూపాయలతో విద్యుత్ స్తంభాల తరలింపు పనులు చేపట్టి పూర్తి చేశామనిలి అన్నారు. నగరంలో 352 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి డార్క్ స్పాట్ లేకుండా చేశామని అన్నారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్..డి.సి) ద్వారా 45 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నగరంలోని వివిధ డివిజన్ లలో అవసరమైన చోట సీసీ రోడ్డు మురికి కాల్వ నిర్మాణ పనులు పూర్తి చేశామని అన్నారు.ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా కోటి 80 లక్షల రూపాయలతో సిసి రోడ్డు అండ్ గ్రౌండ్ డ్రైనేజ్, ఓపెన్ డ్రెయిన్ నిర్మాణ పనులులి పూర్తి చేసామని అన్నారు. వరద సహాయక నిధుల నుంచి 65 లక్షల రూపాయలు ఖర్చు చేసి మ్యాన్ హెూల్స్ ను మరమ్మతు పనులు పూర్తి చేశామని అన్నారు. గత సంవత్సర కాలంలో ప్రభుత్వం ఈ 58 కోట్ల 43 లక్షలు ఖర్చుచేసి అభివృద్ధి పనులు పూర్తి చేశామని, రాబోయే రోజులలో కూడా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు మరిన్ని ఖర్చు చేసి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, కలెక్టర్ తెలిపారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ కృషి చేయాలి

**● తరచు ప్రమాదాలు జరిగే స్థలాలలో హెచ్చరిక సూచనలు పెట్టాలి ● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి భాస్కర్**




అక్షర వేదం/మంచిర్యాల: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ కృషి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి భాస్కర్ లు స్పష్టం చేశారు. గురువారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి.సి.పి. ఎ భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి ఒక్క వాహనదారుడికి రోడ్డు భద్రత నియమాలు, మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు టర్న్, ఇతర సూచికల గురించి అవగాహన కలిగి ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అంతేకాకుండా రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బోయపల్లి రోడ్ నుండి తాండూర్ వరకు, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుండి హనుమాన్ విగ్రహం వరకు, నస్పూర్ లోని కృష్ణకాలనీ నుండి దొరగారిపల్లె వరకు సర్వీస్ రోడ్లు నిర్మించాలని, లక్షెట్టిపేటలోని ఆంధ్రబోర్ నుండి ఉత్కూర్ చౌరస్తా వరకు, కోటపల్లి మండలంలో, జన్నారం మండలంలో చింతగూడ, పొనకల్, బస్టాండ్ ప్రాంతాలలో, ఇందారం ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ప్రమాదాల నివారణలో భాగంగా లైటింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఐ.బి. చౌరస్తా నుండి మేదరివాడ, టి.టి.డి. కళ్యాణమండపం, రైల్వేస్టేషన్, లక్ష్మిటాకీస్ చౌరస్తా లలో సిగ్నల్స్, రేడియమ్స్ స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కోరారు. వారానికి ఒకరోజు వాహనాల విస్తృత తనిఖీలు చేపట్టాలని, జిల్లాలోని ప్రతి వైన్స్, బార్-రెస్టారెంట్ల వద్ద పార్కింగ్ స్థలము ఉండేలా చర్యలు తీసుకోవాలని, మార్కెట్ ఏరియాలో వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన వర్శిటీలో న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ అనుమతి రావడం పట్ల బిజెపి శ్రేణుల హర్షం..

**● ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేగ్వాల్, బండి సంజయ్ కుమార్‌ల చిత్రపటానికి పాలాభిషేకం..**

**● న్యాయ కళాశాల మంజూరు కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎనలేని కృషి...**

**● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**





అక్షర వేదం/కరీంనగర్,మే15: కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ పరిధిలో న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి రావడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రోజున యూనివర్సిటీ ప్రాంగణం వద్ద ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అర్జున్ మెగ్వాల్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజీ మంజూరు కోసం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కళాశాల అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపినందుకు, లా కాలేజీ నీ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ , కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేగ్వాల్, బండి సంజయ్ కుమార్ కు భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలియజేసినట్లు చెప్పారు. ప్రధానంగా 120 మంది విద్యార్థులతో(రెండు సెక్షన్లు) ఎల్ఎల్ బి కోర్సుకు, ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇది లా విద్యను అభ్యసించే వారి భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనం మేలు చేసే విషయమన్నారు.న్యాయ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా యువత న్యాయవిద్యను అభ్యసించి సమాజానికి దేశానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని దానికోసం ఈ న్యాయ కళాశాల వర్గం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గతంలో శాతవాహన వర్శిటీలో లా కళాశాల మంజూరు చేయాలని కోరుతూ వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారని, ఈ నేపథ్యంలో గత నెల మొదటి వారంలో ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని బండి సంజయ్ న్యూఢిల్లీలోని కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ కార్యాలయానికి వెళ్లి, సంబంధిత శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ను కలిసి లా కాలేజీని మంజూరు చేయడంతోపాటు ఈ ఏడాది నుండే అడ్మిషన్లు ప్రారంభమయ్యేలా చూడాలని కోరుతూ బండి సంజయ్ కుమార్ వినతి పత్రం సమర్పించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయంపై శాతవాహన వర్శిటీని వర్చువల్ గా తనఖీ చేయడంతోపాటు వివరణలతో కూడిన నివేదిక కోరిందన్నారు. లా కాలేజీ కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ పట్టు పట్టి సాధించారని, ముఖ్యంగా బండి సంజయ్ కృషికి, వినతులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ శాతవాహన వర్శిటీకి లా కాలేజీకి అనుమతి ఇవ్వడంతోపాటు, విద్యా సంవత్సరం(2025-26) నుండి ఎల్.ఎల్.బి కోర్సు ప్రారంభమయ్యే విధంగా తగిన చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రోగ్రాం అనంతరం శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ను బిజెపి శ్రేణులందరూ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్ప గుచ్ఛాన్ని అందించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, లీగల్ సేల్ జాయింట్ కన్వీనర్ చంద్రమౌళి, లీగల్ సెల్ బాధ్యులు కిరణ్ సింగ్,వెన్న ఆనందం, కామారపు విశ్వప్రసాద్, సందూరి భూమి రెడ్డి బండారి శ్రీనివాస్,చంద్రపాటి కిరణ్ కుమార్,తిరునహరి ప్రవీణ్ కుమార్ ,ఆంజనేయులు, ఎస్.దత్తాత్రేయ ,కొట్టే వంశీకృష్ణ ,చంద్ర ప్రకాష్ రెడ్డి ,ఆనంద భాస్కర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, ఏన్నం ప్రకాష్, దూలం కళ్యాణ్, జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, పొన్నాల రాము, అడిచర్ల రాజు, మామిడి చైతన్య, బండారి గాయత్రీ దేవి, మల్లేశం, వాసు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేసిన ప్రతి వ్యక్తికి అవకాశాలు వస్తాయి






అక్షర వేదం/హనుమకొండ, మే 15: కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని, పార్టీ కోసం పని చేసే ప్రతీ ఒక్కరికీ తప్పకుండా అవకాశాలు వస్తాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండలం నిడిగొండ లోని సత్య సాయి కన్వెన్షన్ హాల్లో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జనగామ జిల్లా పిసిసి పరిశీలకులు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, లింగం యాదవ్, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ అహ్మద్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ .. పైరవీలు ఉండవు.... పని చేసే వారికే అవకాశాలు వస్తాయని, పదవులకు సీనియార్టీతో పాటు సమర్థత కలిగిన అర్హులకు పదవులు అందజేయాలన్నారు. మనందరం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులమని, త్వరలోనే మరో 1000 పైగా ఇందిరమ్మ ఇండ్లు రాబోతున్నాయి.మొదటి లిస్టులో ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులకు సెకండ్ లిస్ట్ లో ఇప్పించే బాధ్యత నాది. నా ఏజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే అని, నియోజకవర్గంలో నీటిపారుదులతో పాటు, విద్యా, వైద్యం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది.నియోజకవర్గంలో అనేక రిజర్వాయర్లు, అనేక పంట కాల్వలు ఉన్నాయి.రానున్న రోజుల్లో ప్రతి ఎకరానికి, ప్రతి గ్రామానికి సాగునీరు అందించే బాధ్యత నాది.రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఆయకట్టు పెరిగి ధాన్యం దిగుబడి మరింత పెరుగుతుందన్నారు. ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబు పేట ప్రధాన కాలువ సిసి లైనింగ్ ఏర్పాటుకు రూ.148కోట్లు మంజూరు అయిందని, అశ్వారావుపల్లి కుడికాలువ ద్వారా రఘునాథపల్లి లింగాల గణపురం మండలాలకు సాగునీరు అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందని, చిల్పూర్, వేలేరు మండలలోని ఎగువ ప్రాంతాలకు మల్లన్న గండి ఎత్తిపోతల లకు 104కోట్లు మంజూరు తెచ్చుకున్నాం.రైతులకు మద్దతు ధరతో పాటు సన్నాలకు 500బోనస్ అందిస్తున్నాం. కాంగ్రెస్ పాలనలో పేదల ఆకలి గురించి ఆలోచించి రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. పార్టీ బలంగా ఉంటేనే ప్రతి ఒక్కరికి బ్రతుకు దేరువు అని, ఎవరైతే ప్రభుత్వం పైన అసత్య ప్రచారాలు చేస్తున్నారో వాటిని తిప్పుకొట్టాలన్నారు. ఎవరైతే ప్రజల్లో ఉంటూ ప్రజల మన్ననాలు పొందుతారో వారికి నా పూర్తి సహకారం, మద్దతు ఉంటుంది. ఎవడైనా మన వైపు చూడాలంటే భయపడాలి.బిఆరఎస్ బీజేపీ పార్టీలు అక్కసుతో, అహంకారంతో మాట్లాడుతున్నాయి.కలిసి కాంగ్రెస్ పార్టీని మనం కాపాడుకుంటే పార్టీ మనలని కాపాడుతుంది. అందరం కలిసి సమన్వయంతో పనిచేసి గ్రామాలను మండలాలను అభివృద్ధి చేసుకుందామని, నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని, మండలాల్లో, గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నా వద్దకు రండి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్లు, దేవాలయ కమిటీ చైర్మన్లు, సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ జడ్పిటిసిలు, ఎంపిపిలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవితను కలిసిన జిల్లా నాయకులు బస్కే రాజేందర్

అక్షర వేదం/హనుమకొండ, మే 15: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కలవకుండా కవితను హైదరాబాద్ బంజారాహిల్స్ లోని వారి నివాసంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఉద్యమ నేత బస్కే రాజేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి...



అక్షర వేదం/కరీంనగర్ టౌన్, మే 15: ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని పీ.డీ.ఎస్.యు రాష్ట్ర నేతలు కాంపాటి పృథ్వీ, అనిల్ సాయిబోలా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కరీంనగర్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఫీజు నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయకపోతే పేదలకు నాణ్యమైన విద్య దూరమవుతుందని విమర్శించారు.

## ఘనంగా అంజన్ కుమార్ జన్మదిన వేడుకలు...



అక్షర వేదం/కరీంనగర్ జిల్లా, మే 15: పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ జన్మదినం సందర్భంగా నేడు నగరంలోని పలుచోట్ల పలువురు కాంగ్రెస్ నేతలు మరియు అంజన్ కుమార్ అభిమానులు వేడుకలను ఘనంగా నిర్వహించినారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కొండ్ర హరీష్ ఆధ్వర్యంలో నగరంలోని టవర్ సర్కిల్ వద్ద జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యం హాజరై అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నం సత్యంతో పాటు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్, కంకణాల అనిల్ కుమార్, మహమ్మద్ అహ్మద్ అలీ, బోనాల శ్రీనివాస్, వీర దేవేందర్ పటేల్, శ్రీపురం మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు ఆసిఫ్ ఆధ్వర్యంలో నాకా చౌరస్తా వద్ద కేక్ కట్ చేయడం జరిగింది.మాజీ కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ నేతృత్వంలోని అంజన్ కుమార్ అభిమానులు రాజీవ్ చౌక్ వద్ద కేక్ కట్ చేయడం జరిగింది. ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షునిగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ నేడు పిసిసి కార్యదర్శిగా పార్టీకి సేవలందిస్తున్న వైద్యుల అంజన్ కుమార్ ముమ్ముందు మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వారికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను అందించాలని మనస్పూర్తిగా కోరుకుం టున్నామని నేటి యువతకు మార్గదర్శకులుగా స్ఫూర్తిదాయ కులుగా ఉన్నటువంటి అంజన్ కుమార్ ఇలాంటి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆశిస్తున్నామని నేతలు పేర్కొన్నారు.



# మ్యాన్ ఆఫ్ ద మ్యాన్షన్ హౌజ్







నందమూరి బాలకృష్ణ ఓ పాపులర్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా చేస్తున్నారు. అది కూడా ఆయనకు నచ్చిన బ్రాండ్ కావడం విశేషం. ఇంతకు ముందు ఆయన కొన్ని యాడ్స్ చేసినా... ఇది మాత్రం సమ్‌థింగ్ స్పెషల్ అని చెప్పాలి. బాలయ్య చేసిన కొత్త యాడ్ తాజాగా విడుదల చేశారు. బాలయ్యకు ఇష్టమైన డ్రింకింగ్ బ్రాండ్ ఏది? అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అమెరికా వెళ్లినా సరే తన వెంట మ్యాన్షన్ హౌస్ తీసుకుని వెళతారని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన చిన్న అల్లుడు చెప్పిన విషయం తెలిసిందే. కానీ ఎప్పుడూ దాని గురించి బాలయ్య తన నోటి వెంట చెప్పింది లేదు. కానీ ఈసారి ఏకంగా ఈ బ్రాండ్ పై యాడ్ చేసి షాక్ ఇచ్చాడు. ఈ యాడ్‌లో బాలయ్య లుక్ అదిరిపోయింది. అయితే ఆహా తెలుగు ఓటీటీలో ఆయన హోస్ట్ గా చేసిన 'అన్‌స్టాపబుల్' టాక్ షోకి మ్యాన్షన్ హౌస్ అడ్వర్టయిజింగ్ ప్పార్టర్ అయింది. అప్పుడు మొదటిసారి బాలయ్య నోటి వెంట మ్యాన్షన్ హౌస్ అని వచ్చింది. ఇప్పుడు డైరెక్ట్ గా ఆ సంస్థకు ఆయన ప్రచారం చేస్తూ ఒక వాణిజ్య ప్రకటన చేయడం విశేషం ప్రజంట్ ఈ యాడ్ వైరల్ అవుతుంది.

# రాజ్‌తో సమంత..సతీమణి శ్యామాలి పోస్ట్ వైరల్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత వ్యాక్తిగత జీవితం గురించి రోజుకో వార్త వైరల్ అవుతూనే ఉంటోంది. ఎంతో ప్రేమించిన అక్కినేని నాగచైతన్యతో విడాకుల తర్వాత సింగిల్‌గా ఉంటుంది సమంత. నాగచైతన్య రెండో పెళ్లి చేసుకోని హ్యాపి లైఫ్ లీడ్ చేస్తున్నప్పటికి సమంత కూడా రెండో పెళ్లి చేసుకుంటే బాగుంటుందని అభిమానులు, సినీ ప్రియులు కోరుకుంటు-న్నారు. అయితే కొద్ది రోజులుగా దర్శకుడు రాజ్ నిడిమోదుతో తరచు కనిపిస్తోంది సామ్.. ఎక్కడికి వెళ్లిన సమంత పక్కన రాజ్ ఉంటున్నాడు. దీంతో ఆమె వైవాహిక జీవితం పై నెట్టింట రూమర్స్ గట్టిగానే ప్రచారం అవుతున్నాయి. అయితే రాజ్ నిడిమోరుకు ఇప్పటికే పెళ్లి అయ్యింది. ఇలాంటి టైం లో తాజాగా సమంత తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఇందులో రాజ్‌పై సమంత వాలినట్టుగా కనిపిస్తుంది. దీంతో ఈ వార్తలు మరింత పుంజుకున్నాయి. వారి బాండింగ్ రోజు రోజుకి బలపడుతుందిగా అని కొందరు కామెంట్ చేస్తున్నారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. అయితే తాజాగా రాజ్ సతీమణి శ్యామాలి తాజాగా ఎక్స్ వేదికగా ఒక సందేశాత్మక పోస్ట్ పెట్టింది.. 'నా గురించి ఆలోచించి, విని, మాట్లాడేవారితోపాటు నన్ను కలిసి, నాతో మాట్లాడి నా గురించి రాసే వారందరికి ప్రేమ, ఆశీస్సులు పంపుతున్నా' అనే పోస్ట్ ను ఆమె షేర్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ గా మారింది. కొంతకాలంగా ఎలాంటి పోస్ట్ షేర్ చేయని ఆమె ఉన్నట్టుండి ఇలాంటి సందేశం ఎందుకు షేర్ చేశారా? అని, ఆమె కచ్చితంగా సమంతని ఉద్దేశించే మాట్లాడుతూంది అని కామొంట్ లు విపడుతున్నాయి.



# సరిగమకు ది ప్యారడైజ్ ఆడియో హక్కులు




హిట్ 3తో సూపర్ హిట్ అందుకున్న నేచరల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది ప్యారడైజ్. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటంతో పాటలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ఆడియో హక్కులు భారీ ధరకు అమ్ముడుపోయినట్లు తెలుస్తుంది. ప్రముఖ మ్యూజిక్ కంపెనీ సరిగమ మ్యూజిక్ రూ. 18 కోట్లకు 'ది ప్యారడైజ్' ఆడియో రైట్స్‌ని దక్కించుకున్నట్లు సమాచారం. నాని కెరీర్‌లో ఒక సినిమా ఆడియో హక్కులకు ఇంత పెద్ద మొత్తం రావడం ఇదే మొదటిసారని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా విడుదల కాకముందే ఆడియో హక్కులు ఇంత పెద్ద మొత్తానికి అమ్ముడుపోవడం చిత్ర యూనిట్‌కు ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించింది. ఈ చిత్రం తెలుగుతో పాటు- హిందీ, తమిళ, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ మరియు స్పానిష్ భాషల్లో వచ్చే ఏడాది (2026) మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రం 1980ల కాలంలో హైదరాబాద్‌లో జరిగిన కొన్ని నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్నట్లు- సమాచారం. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.



# తమిళనాట పెద్ద హిట్ కొట్టిన టూరిస్ట్ ఫ్యామిలీ



ఈ మధ్య తమిళంలో పెద్ద సినిమాలకంటే చిన్న సినిమాలే తమ హవా చూపిస్తున్నాయి. ఈ ఏడాదిలో వచ్చిన లబ్బర్ పందు, మెయ్యాళగన్, కుడుంబస్తాన్, డ్రాగన్ చిత్రాలు సూపర్ హిట్‌లు అందుకున్నాయి. అయితే ఇదే కోవలో చిన్న సినిమాగా వచ్చి సూపర్ హిట్‌గా నిలిచింది టూరిస్ట్ ఫ్యామిలీ. తమిళ నటులు శశికుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో నటించగా.. యోగి బాబు, మిథున్ జై శంకర్, కమలేష్ జెగన్, ఎం.ఎస్. భాస్కర్, రమేష్ తిలక్, భగవతి పెరుమాళ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. అభిషన్ జీవింత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను అందుకుంది. ముఖ్యంగా ఈ సినిమా చూసిన ప్రేక్షకులు చాలా బాగుందని ప్రశంసిస్తున్నారు. తలైవర్ రజనీకాంత్‌తో పాటు- నటు-డు శివకార్తికేయన్ కూడా ఈ సినిమా చూసి చిత్రబృందంని ప్రత్యేకంగా పిలిపించుకుని అభినందించారు. ఇదిలావుంటే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. కేవలం రూ.5 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా రూ.55 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. మరోవైపు తక్కువ బడ్జెట్‌తో రూపొందినప్పటికీ, 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ చిత్రాలలో ఇది ఒకటిగా నిలిచింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. శ్రీలంకలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం కారణంగా ఒక తమిళ కుటు-ంబం తమ స్వస్థలాన్ని విడిచిపెట్టి భారతదేశానికి శరణార్థులు(స॥÷బిషగ॥)గా వస్తారు. అనంతరం వారు చెన్నైలో కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి ప్రయత్నిస్తారు. కానీ వాళ్లు ఎవరు అనేది చెప్పకుండా దాచిపెట్టాల్సి వస్తుంది. అలా దాచిపెడుతూ ఉండగా అనుకోకుండా రామేశ్వరం దగ్గర ఒక బాంబ్ బ్లాస్ట్ సంఘటన జరుగుతుంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేయడం మొదలుపెడతారు. అయితే ఈ కేసుకి వీరికి సంబంధమేంటి.. శ్రీలంక నుంచి వచ్చిన ఈ ఫ్యామిలీకి ఎదురైన సమస్యలేమిటి అనేది ఈ సినిమా కథ.

# నా కథ సినిమాగా వస్తే చూడాలని ఉంది: భజ్జీ

భారత క్రికెట్ చరిత్రలో అత్యంత గొప్ప బౌలర్లలో హర్భజన్ సింగ్ ఒకరు. తన స్పిన్ బౌలింగ్‌తో పాటు-, కీలక సమయాల్లో బ్యాటింగ్‌తోనూ ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించాడు. 'టర్బనేటర్'గా పిలువబడే హర్భజన్ క్రికెట్ కెరియర్ సినిమాటిక్ గా ఉంటుందని దాన్ని వెండితెరపై చూపిస్తే వర్కవుట్ అవుతుందని కొందరి ఒపీనియన్. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో భజ్జీ తన జీవిత కథ సినిమాగా వస్తే చూడాలని ఉందన్నాడు. అంతేకాకుండా తన రోల్ కు పాత్రకు న్యాయం చేయాలని భావిస్తున్న ఇద్దరు హీరోల పేర్లను వెల్లడించాడు.అందుల్లో ఒకరు విక్కీ కౌశల్ మరొకరు రణవీర్ సింగ్. తన పాత్రకు వీరైతేనే బాగుంటుందని చెబుతున్నాడు. ఇప్పటికే కపిల్ బయోపిక్ 83లో రణ్ వీర్ సింగ్ కపిల్ దేవ్ గా కనిపించాడు. బహుశా ఇదే రన్వీర్ తన పాత్ర కూడా చేస్తే బాగుంటుందని భజ్జీ భావిస్తున్నాడేమో. గతంలో రణవీర్ సింగ్ '83' చిత్రంలో కపిల్ దేవ్ పాత్రలో ఒదిగిపోయి, ఆ పాత్రను ఎంత అద్భుతంగా పోషించగలడో నిరూపించుకున్నాడు. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయం సాధించకపోయినా, రణవీర్ నటనకు మాత్రం ప్రశంసలు దక్కాయి. మరోవైపు, విక్కీ కౌశల్ 'ఛావా' చిత్రంలో తన పాత్రలో సీరియస్ నెస్ ను చూపించాడు.బాక్సాఫీస్ వద్ద రూ. 600 కోట్లకు పైగా వసూలు చేసాడు. హర్భజన్ సింగ్ బయోపిక్‌లో తన పాత్రను ఎవరు పోషిస్తారో, ఆ చిత్రం ఎలా రూపుదిద్దుకుంటు-ందో చూడాలి. విక్కీ కౌశల్ తన ఇంటెన్సిటీతో కాని రణవీర్ సింగ్ తన ఎనర్జీతో భజ్జీ పాత్రలో మెప్పిస్తారో లేరో చూడాలి.

# దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్‌లో ఎన్టీఆర్?



తాజా సమాచారం ప్రకారం సినీ పితామహుడిగా పరిశ్రమ కొనియాడే దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ లో నటించేందుకు తారక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ప్రచారం నడుస్తుంది. ఈ ప్రాజెక్టు వెనుక రాజమౌళి, కార్తికేయ, వరుణ్ గుప్తా ప్రమేయం కూడా ఉందని టాక్. అంతే కాదు.. ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధం కాగా, అది విన్న జూనియర్ ఎన్టీఆర్ చాలా ఎగ్జైట్ అయి ఓకే చేశారట. అయితే భారతీయ చలన చిత్ర పరిశ్రమ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రెండేళ్ల కిందటనే 'మేడ్ ఇన్ ఇండియా' అనే సినిమా అనౌన్స్ చేయగా, దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సమర్పణలో నితిన్ కక్కర్ మూవీని తెరకెక్కించబోతున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, త్వరలో వెల్లడిస్తామని అప్పుడు చెప్పగా, ఆ తర్వాత దాని నోరు విప్పింది లేదు. కాని ఇప్పుడు ఉన్నట్టుండి ఇందులో ఎన్టీఆర్ నటిస్తారని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. దాదాసాహెబ్ ఫాల్కే జీవితం చాలా పెద్దది. అలాంటి కథలను కచ్చితంగా ఇప్పటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. అందుకే జూనియర్ ఎన్టీఆర్ లాంటి నటు-డు అయితేనే ఈ ప్రాజెక్ట్ భాగా చేయగలరు. మరి ఇండియన్ సినిమా పుట్టుక, పెరుగుదలను తెలియజేస్తూ.. సినిమాలకి బీజం ఎక్కడ పడింది, ఎదిగే క్రమంలో ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కోవలసి వచ్చింది అనేది చిత్రంలో చూపించనున్నారట.